

www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శనివారం | 14 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 08


# చైర్మన్ పీఠంపై ఉత్కంఠ

## కింగ్ మేకర్లుగా ఇండిపెండెంట్స్

## హంగ్ దిశగా భైంసా మున్సిపాలిటీ




**నిర్మల్, అక్షిత బ్యూరో :** భైంసా మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు ఉత్కంఠ నడుమ వెలువడ్డాయి. 26 వార్డులు కలిగిన మున్సిపాలిటీలో స్పష్టమైన మెజారిటీ (14 సీట్లు) ఏ పార్టీకి రాకపోవడంతో మున్సిపల్ చైర్మన్ పీఠం హంగ్ దిశగా వెళ్లింది. ఈ పరిణామంతో పట్టణ రాజకీయాల్లో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. ఈ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులు విశేషంగా రాణించి 7 వార్డుల్లో గెలుపొందడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. చైర్మన్ ఎన్నికలో వీరే కింగ్ మేకర్లుగా మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**పార్టీ వారీగా ఫలితాలు**

ఎంఐఎం 12 సీట్లు, బీజేపీ 6 సీట్లు, కాంగ్రెస్ 1 సీటు, ఇండిపెండెంట్లు (రెబల్స్ సహా) 7 సీట్లు, ఎంఐఎం, బీజేపీ పార్టీలకు చెందిన కొంతమంది అసంతృప్త నాయకులు స్వతంత్రులుగా పోటీ చేసి విజయం సాధించడం రాజకీయంగా చర్చనీయాంశమైంది.

**ఇండిపెండెంట్ విజేతలు (కింగ్ మేకర్లు)**

7వ వార్డు–రామబాయి–రాహుల్
11వ వారు–వడ్నప్ శ్రీనివాస్
23వ వార్డు–తుమ్మోల్ల దత్తాత్రి
9వ వార్డు–టీ. రాధిక–శ్రీనివాస్
12వ వార్డు–వాసు
24వ వార్డు–ఫర్హాన బేగం
25వ వార్డు–బీబీ ఖ్వితిజా సిద్ధిక–ఇద్రీస్

..మిగతా 2లో

# ఉత్కంఠకు తెర హస్తందే కుర్చీ

## షాద్ నగర్ చైర్మన్ కాంగ్రెస్ ఖాతాలోకే

## ఆధిపత్యం చాటుకున్న కాంగ్రెస్

## 15 స్థానాలు దక్కించుకున్న కాంగ్రెస్

## చైర్మన్ రేస్‌లో ఇద్దరు పేర్లు







**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** అధ్యంతం ఉత్కంఠను రేపిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ఓట్ల లెక్కింపు చివరకు కాంగ్రెస్ ఆధిపత్యాన్ని చాటుకుంది. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్లో జరిగిన ఓట్ల లెక్కింపు అడుగడుగున ఉత్కంఠను రేపింది.. మొదటి నుండి ఆధిక్యతను చాటుకుంటూ వస్తున్న కాంగ్రెస్ చివర్లో మ్యాజికు ఫిగర్ ను అందుకుంది..28 వార్డులకు గాను 15 వార్డులను గెలుచుకున్న కాంగ్రెస్ చైర్మన్ సీట్ వైపు దృష్టిసారించింది.. 11 సీట్లు సాధించిన బీఆర్ఎస్ మధ్యలోనే ఆగిపోగా బోనీ కొట్టిన బిజెపి అందర్నీ ఆకట్టుకుంది. అదే సమయంలో బీఆర్ఎస్ రెబల్ గా పోటీకి దిగిన సుధీర్ గెలుపు గుర్రాన్ని అధిరోహించాడు. ఈ మున్సిపల్ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ బిజెపిలో ప్రతిష్టాత్మకంగా తీసుకునీ ప్రచారాన్ని హోరెత్తించాయి. ఎన్నో హామీలతో ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు అన్ని పార్టీలు నాయకులు ఓటర్లను కలుసుకుని తమకి మద్దతు ..మిగతా 2లో

# ప్రతి నిరుపేదకు పక్కా ఇల్లు లక్ష్యం



## ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

జడ్చర్ల, అక్షిత న్యూస్ : రాజాపూర్ మండలంలోని రంగారెడ్డిగూడ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులకు ఇండ్ల తాళాలు అందజేసి, ప్రభుత్వం పేద ప్రజల గృహ స్వప్నాన్ని సాకారం చేయడంలో కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి అర్హుడైన నిరుపేద కుటుంబానికి పక్కా ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు సురక్షితమైన నివాస సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.

# ప్రజా తీర్పు.. మా పాలనకు దర్పణం

## ప్రగతికి పట్టం

## పుర పోరులో హస్తం జోరు

## మంత్రి జూపల్లి కృష్ణారావు



కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి : మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని, ఈ ఫలితాలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. కొల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏ ఎన్నికలైనా ..మిగతా 2లో

# చైర్మన్ పీఠంపై ఉత్కంఠ




**ఎంఐఎం విజేతలు**

1వ వార్డు–అబ్దుల్ ఖాదర్, 2వ వార్డు –మహమ్మద్ అమీర్ అహ్మద్, 3వ వార్డు –తబస్సుమ్ బేగం, 5వ వార్డు –నిహ సీనిన్, 13వ వార్డు –దగ్గే నమ్రత, 15వ వార్డు –ఫర్జాన బేగం, 16వ వార్డు–ఫైజుల్లా ఖాన్, 17వ వార్డు–నాజీర్ అహ్మద్ (మున్నా సెట్), 18వ వార్డు–ఖదీర్ బేగం 19వ వార్డు–రూహ్ సుల్తానా, 20వ వార్డు–మహమ్మద్ జాబీర్ అహ్మద్, 21వ వార్డు–మహమ్మద్ అబ్దుల్ మాజిద్.

**బీజేపీ విజేతలు**

4వ వార్డు–ఆమోల్, 6వ వార్డు–చింతపండు రజిత–మహేష్, 8వ వార్డు–చెర్ల సుభాష్, 10వ వార్డు–డి. శ్రీకాంత్, 14వ వార్డు–నిమ్మల ప్రవీణ్

22వ వార్డు–అల్లం లక్ష్మి–దిలీప్

**పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్ ఆధిక్యం**

పోస్టల్ బ్యాలెట్ లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం సాధించడం గమనార్హం. ఇది చైర్మన్ ఎన్నికలో రాజకీయ సమీకరణాలకు ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

రాజకీయ నేపథ్యం ? మారుతున్న సమీకరణాలు

ఎంఐఎం కంచుకోటగా పేరుగాంచిన భైంసాలో ఈసారి స్పష్టమైన మెజారిటీ రాకపోవడం గమనార్హం. గత ఎన్నికల్లో ఆధిపత్యం చాటిన పార్టీ ఈసారి మెజారిటీకి దూరమవడంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకునే దిశగా ప్రధాన పార్టీలు ఇండిపెండెంట్ కౌన్సిలర్ల మద్దతు కోసం ముమ్మరంగా ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. దీంతో భైంసా పట్టణ రాజకీయాలు ఆసక్తికర మలుపు తిరిగాయి. ఇక చైర్మన్ పీఠం ఎవరి వశం కానుందన్నది రానున్న రోజుల్లో స్పష్టత పొందనుంది.

## ఉత్కంఠకు తెర హస్తందే కుర్చీ



**మొదటి పేజీ తరువాయి...**

తెలిపాలని కోరిన చివరకు ఆధిపత్యం మాత్రం కాంగ్రెస్ చూపింది. అధికార పార్టీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారంలో ముందుకు సాగడంతో ఈ మ్యాజిక్ ఫిగర్ దక్కింది. వీర్లపల్లి శంకర్ తో పాటు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు శ్యాంసుందర్ రెడ్డిలు వార్డుల వారిగా ప్రచారాన్ని నిర్వహించారు. అయితే అనుకున్న స్థాయిలో కాంగ్రెస్కు స్థానాలు రాకపోయినా చైర్మన్ సీట్ మాత్రం ఖాయమవడంతో కాంగ్రెస్ శ్రేణులు సంతోషంలో మునిగిపోయాయి.

**చైర్మన్ రేస్‌లో ఇద్దరి పేర్లు?**

షాద్నగర్ మున్సిపల్ ఎన్నికల్లో స్పష్టమైన ఆదిత్యాన్ని కనబరిచిన కాంగ్రెస్ ఇప్పుడు చైర్మన్ ఎవరిని చేయనున్నారని విషయంపై మల్లగులాలు పడుతున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు నమ్మకంగా ఉంటూవస్తు పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న యువజన కాంగ్రెస్ నాయకుడు అందె మోహన్ తో పాటు మరో నాయకుడు అగ్రనూరు బస్వం పేర్లు వినవస్తున్నాయి. ఇరువురు చైర్మన్ సీట్ ను ఆశిస్తున్నట్లు పరోక్షంగా తెలుస్తోంది. అయితే పార్టీ మాత్రం ఎవరికీ ఈ సీటు అప్పచెప్పుతుందని విషయం మాత్రం మరో మూడు రోజుల్లో తేలిపోతుంది.

## ప్రజా తీర్పు.. మా పాలనకు దర్పణం



**మొదటి పేజీ తరువాయి...**

విజయం కాంగ్రెస్‌దేనని మరోసారి రుజువైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చూసి ప్రజలు మాకు పట్టం కట్టారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఉద్ఘాటించారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా అత్యధిక స్థానాలను గెలుచుకోవడం ప్రజలు ప్రభుత్వ పాలన పట్ల ఎంత సంతృప్తిగా ఉన్నారో చెబుతోందన్నారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని మంత్రి పేర్కొన్నారు. ఇక్కడ మొత్తం 19 స్థానాలకు గాను 16 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుందని చెప్పారు. ఇది పార్టీ శ్రేణుల సమిష్టి కృషితోనే సాధ్యమైందని కొనియాడారు.

ప్రతిపక్షాలు చేస్తున్న నిరాధారమైన విమర్శలను ప్రజలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని, వారి తీర్పుతో ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెప్పారని జూపల్లి వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఫలితాల ఊపు రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ కొనసాగుతుందని, అక్కడ కూడా ప్రజలు ఇదే తరహా తీర్పును ఇవ్వబోతున్నారని ఆయన జోస్యం చెప్పారు.

# చాణిక్య సర్వేనే నిజమైంది

**మున్సిపల్ ఎన్నికల్లో చాణిక్య పొలిటికల్ సర్వే రిపోర్ట్ సక్సెస్**

**95శాతం సక్సెస్ రేట్‌తో చాణిక్య సర్వే ఫలితాలు**

**మీడియా సమావేశంలో చాణిక్య స్టాటజీస్ పొలిటికల్ సర్వే ఏజెన్సీ ఎండి చాణిక్య ముఖేష్ హర్షం**




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వివిధ పార్టీల గెలుపు ఓటములపై తాము చేపట్టిన క్షేత్రస్థాయి సర్వేలో 95 శాతం వాస్తవాలు వెల్లడి అయ్యాయని చాణిక్య సర్వే చెప్పిందే నిజమైందని చాణిక్య స్టాటజీస్ పొలిటికల్ సర్వే ఏజెన్సీ ఎండి చాణిక్య ముఖేష్ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చాణిక్య ముఖేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 121 మున్సిపాలిటీ ఎన్నికలలో 40 మున్సిపాలిటీలకు ప్రత్యేక టీమ్ లను ఏర్పాటుచేసి సర్వే అండ్ స్టాటజీస్ తో అక్కడి అభ్యర్థుల గెలుపుకు అవసరమైన అన్ని వ్యూహాలు రచించడంలో తమ సంస్థ విజయం సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో తాము చేపట్టిన సమగ్ర సర్వేలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ట్రేడ్ మార్క్ స్పష్టంగా కనిపిస్తుందని ఏదులాపురం కల్లూరు మున్సిపాలిటీలలో పొంగులేటి సోదరుల విస్తృత ప్రచారం ప్రజల్లో ప్రభావితం చేసిందని ఓటు బ్యాంకు కాంగ్రెస్ కు అనుకూలంగా మారబోతుందని తాము వెల్లడించిన విధంగానే ఫలితాలు వచ్చాయన్నారు. చైర్మన్ ల పదవులు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని కొన్ని వార్డులలో ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల ఓటు బ్యాంకు గణనీయంగా పెరుగుతుందని తాము చెప్పిన విధంగానే ఫలితాలు వచ్చాయన్నారు. ఏదులాపురం వైరా కల్లూరు సత్తుపల్లి మధిర ఇల్లందు కొత్తగూడెం ప్రాంతాలలో తమ ప్రతినిధులు క్షుణ్ణంగా అన్ని అంశాలను క్రోడీకరించి క్షేత్రస్థాయిలో ఎవరు గెలుస్తున్నారు వారికి ఉన్న విజయావకాశాలు ఏ మేరకు ఫలిస్తాయో అన్ని అంశాలపై ముందుగానే తమ సంస్థ పసిగట్టి వాస్తవ రిపోర్టును ముందుగానే తెలియజేయడం జరిగిందని వెల్లడించారు. తాను ఈ జిల్లాకు చెందిన వానిగా సుపరిచితమేనని గత 12 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా సర్వే నిర్వహిస్తూ ప్రముఖమైన సర్వే సంస్థలలో ఐదో స్థానంతో మంచి గుర్తింపు సాధించామన్నారు. అదే చాణిక్య సర్వే రిపోర్ట్ మరోసారి తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో వెల్లడైందని హర్షం వ్యక్తం చేశారు. తమ చాణిక్య సర్వే ఏజెన్సీ కి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో సంస్థ ప్రతినిధి కోడిరెక్క ఉమా శంకర్ పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లాలో పుట్టగొడుగుల్లా మెడికల్ షాప్‌లు, అనుమతి లేని ల్యాబ్‌లు

### అసలు షాపులకు అనుమతులు ఉన్నాయా?

### రోగులకు మందులిచ్చేది ఫార్మసిస్టులేనా?

### వారాంతపు పార్టీలు కొత్త కార్లు దవాఖాన మెయింటెనెన్స్ కరెంటు బిల్లులు పెట్రోల్ డీజిల్ ఖర్చులు సిబ్బంది మెయిన్టెనెన్స్ చూసుకునేది ఇటువంటి అనవసరపు పరీక్షల ద్వారానే అని రుజువు అవుతోంది



**వరంగల్ అక్షిత బ్యూరో:** హనుమకొండ జిల్లా ఆరేపెల్లి గ్రామానికి చెందిన ఓ ఫార్మాసిస్ట్ డ్రగ్ కంట్రోల్ అధికారిని కలవడాని బుధవారం డ్రగ్ కంట్రోల్ జిల్లా కార్యాలయానికి వచ్చారు. అధికారి అందుబాటులో లేక పోవడం, తనిఖీల్లో భాగంగా ఇతర ప్రాంతానికి వెళ్లినట్లు సిబ్బంది చెప్పడంతో వారు నిరాశతో వెనుదిరిగి పోయారు. ఎప్పుడు కార్యాలయానికి వెళ్లిన అధికారి పర్యవేక్షణలో ఉన్నట్లు సిబ్బంది చెబుతుంటారనే ప్రస్తావన ప్రచారంలో ఉంది. అందుకు నిదర్శనంగా లబ్ధిదారులకు సిబ్బంది చెప్పిన సమాధానం రుజువుగా నిలిచింది. ప్రతిరోజు పర్యవేక్షణ చేస్తున్నప్పుడు తనిఖీల్లో గుర్తించిన వాస్తవాలేంటన్న సందర్భం ప్రశ్నార్థకమైంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాపుల నిర్వహణ జరుగుతోందని అనేక అరోపణలు ఉన్నాయి.మందులిస్తున్న వారెవరూ..? ఆ మెడికల్ షాపులో అసలైన ఫార్మసిస్టు ఉన్నారా మెడికల్ షాపులలో ప్రజలకు మందులు అందిస్తున్న వారు ఎవరు? ప్రతి ఫార్మసిస్ట్ కు బదులు ఇతరులు ఉండడం, అర్హత లేనివారు మందులు అమ్మడం, ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వడం, మందులు కొన్నవారికి బిల్లులు,ఇవ్వకపోవడం, అనవసరమైన మందులు ఇచ్చి వ్యాపారం పెంచుకోవడం, ప్రజల వద్ద అధిక ధరలు వసూల్ చేయడం ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయనే అనుమానాలున్నాయి.

అలాంటప్పుడు అధికారులు ఎక్కడ తనిఖీలు చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జిల్లాలో ఉన్నటువంటి మెడికల్ షాపులకి అందరికీ అనుమతులిచ్చారా..?పదులు కాదు, వందలు కాదు వేల సంఖ్యలో మెడికల్ షాపులు కనిపిస్తున్నాయి. వారందరికీ అనుమతులు ఇచ్చారా? లేక ప్రీతికరమైన సంబంధాలు కలిగి ఉన్నారా? నిజానికి హనుమకొండ జిల్లాలో ఎన్ని మెడికల్ షాపులు ఉన్నాయి. అందులో ఎన్ని రకాల మందులు అమ్ముతున్నారు. ప్రజలకు ప్రమాదకరమైన మందులు ఏమైనా మార్కెట్లో కొనసాగుతున్నాయా? అనే అనుమానాలు వెలుపడుతున్నాయి .ఇలాంటి ప్రశ్నలకు సమాధానం కావాలంటే సంబంధిత అధికారి అందుబాటు లో ఉన్నప్పుడే సాధ్యమౌతుందనే చర్చ జరుగుతుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు తమ మౌనం విడిచి తక్షణమే పర్మిషన్ లేని షాపులని మూసివేసేలా తాగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

అలాగే అనుకొండ జిల్లాలోని పాత విజయ టాకీస్ రోడ్డు పూర్తిగా డయాగ్నస్టిక్ సెంటర్ లకు ల్యాబ్ లకు అడ్డాగా మారింది అసలు వి ల్యాబ్లేనా ఇక్కడ జరిగేది రోగ నిర్ధారణ పరీక్షలేనా కొత్తగా వెళుతున్న అనేక కార్పొరేట్ దావకానలు ప్రైవేట్ దావకానాలు పేషంటును స్థితిగతులు చూడకుండా మొట్టమొదటిగా వారి ఆర్థిక స్థితిని గమనించి రోగం పట్ల వారు భయపడుతున్న తీరును గమనించి పర్సంటేజీలు మొదలే మాట్లాడుకున్న ల్యాబ్ లకు డయాగ్నస్టిక్ కేంద్రాలకు పంపించి 300 అయిపోయేదాన్ని 3000 చెప్పి 3000 లో అయిపోయేదాన్ని 30000 చెప్పి రోగుల పాలిట యములుగా మారుతున్నారు.

ఈ విషయాలన్నీ జిల్లా వైద్యశాఖ అధికారులకు జిల్లా ఉన్నతాధికారులకు తెలియకుండానే నడుస్తున్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ఈ సందర్భంగా అనేక సంఘటనల్లో పేదవర్గాలు వారి సంబంధికులను కోల్పోయి దాడులు చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అయినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం పోలీస్ శాఖ ఆ దవఖాన వర్గాలకు మద్దతు ఇస్తున్నారు కానీ సర్వం కోల్పోతున్న ప్రాణం కోల్పోతున్న బాధితుల పక్షాన నిలవడంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమవుతోంది.

ఇన్ని రకాల ప్రైవేట్ కార్పొరేట్ వైదేశాలలో నడుస్తున్నాయి అంటే ప్రభుత్వ వైద్యం ఆరోగ్యశ్రీ ప్రధానమంత్రి ఆరోగ్య భీమా పంటి అనేక ఉచిత వైద్యాలు ఉన్నా లేనట్లే లెక్క ఈ స్థాయిలో కార్పొరేట్ వైద్యం నడుస్తుంటే కోట్ల రూపాయలు ఆరోగ్యశ్రీ ట్రస్టుకు ఎలా వెళుతున్నాయని సందేహాలు పేద వర్గాల్లో వ్యక్తం అవుతున్నాయి. ఇక్కడ ప్రైవేట్ వైద్యం చేస్తున్న కార్పొరేట్ వైద్యము ఫీజులు చెల్లించుకుంటూ వారి ఆధార్ కార్డులు వారి వివరాలను నమోదు చేసుకుని అవకాశం ఉన్నచోట స్థానిక ఆర్ఎంపీల సహకారంతో ఆరోగ్యశ్రీ ద్వారా పీఎం ఆరోగ్య భీమా ద్వారా మరల లబ్ధి పొందుతున్నట్లు ఇటీవల కొన్ని సందర్భాల్లో వ్యక్తం అవుతుంది దీని పట్ల ప్రభుత్వ యంత్రాంగం దృష్టిసారించి పేదవారికి ఫీజులు కనిపించేలా అవసరమైన పరీక్షలు చేసేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి పేద వర్గాలను ఆదుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# భారీ భద్రత నడుమ ఎన్నికల కౌంటింగ్

### షాద్‌నగర్ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించిన డిసిపి శిరీష

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని డిసిపి శిరీష సందర్శించారు. కౌంటింగ్ ప్రశాంతంగా కొనసాగేందుకు ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా డిసిపి శిరీషా పోలీసు అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చి, ఎన్నికల కౌంటింగ్ ప్రశాంతంగా పూర్తయ్యేలా అందరూ కలిసి పనిచేయాలని ఆదేశించారు.




పోలింగ్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి డిసిపి శిరీష ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తూ ఎన్నికల నిర్వహణను సజావుగా కొనసాగించారు. ఈ సందర్భంగా కచ్చితంగా పనిచేసిన సిబ్బందిని అభినందించారు.

# 13వ వార్డు మెంబర్ (చౌటబెట్ల) వంగ అనూష రాజశేఖర్ గౌడ్

### 412 అత్యధిక మెజార్టీతో గెలుపు



**కొల్లాపూర్ అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 13వ వార్డు మెంబర్ (చౌటబెట్ల) వంగ అనూష రాజశేఖర్ గౌడ్ 412 అత్యధిక మెజార్టీతో గెలుపొందడం జరిగినది వారికి పెద్దకొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మేకల చంద్రయ్య యాదవ్ ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మారేడు మాన్ దీన్నే మాజీ సర్పంచ్ వి అరవింద్ దస్తగిరి యాదవ్ , శివయ్య తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లు పరిశీలన

### గ్రామ సర్పంచ్ విజయకృష్ణ



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం లో భాగంగా లింగల్ మండలం అప్పాయిపల్లి గ్రామంలో మొత్తం 34 శాంక్షన్ కావడం జరిగినది ఇందులో 20 ఇల్లు స్లాబు పూర్తిగా చేయడం జరిగినది .మిగతావి ప్రోగ్రస్ లో ఉన్నవి ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయకృష్ణ, కార్యదర్శి వెంకటేష్ ఇంద్రమ్మ ఇందిరమ్మ ఇల్లు ఏఈ గాయత్రి బెనిఫిషర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగినది

# నేటి నుంచి బౌరాపూర్ జాతర

### ఏర్పాట్లు పరిశీలన తహసిల్దార్ బి వెంకటేష్



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని అప్పాపూర్ పెంట గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి సంవత్సరం జరిగే బౌరాపూర్ జాతర శనివారం నుండి 14వ తేదీ నుండి సోమవారం 16 వ తేదీ వరకు జరగబోతుంది

ఆలయం దగ్గర అన్నీ ఏర్పాట్లు. లింగాల తాసిల్దార్ బి వెంకటేష్ పరిశీలించారు. ఎలాంటి సమస్యలు లేకుండా ఆలయ పక్కన ఉన్నటువంటి చెరువు పరిశీలించారు. దేవాలయ గుడి ఆవరణలో భక్తులకు అన్ని సౌకర్యాలు త్రాగునీరు. మరుగుదొడ్లు. భోజన ఏర్పాట్లు. దేవాలయం చుట్టుప్రక్కల పరిశుభ్రంగా ఉండేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 14వ తేదీ నుండి భక్తులు ఆలయం దగ్గరికి చేరుకుంటారు. లింగాల మండలంలోని అన్ని గ్రామాలలోని చెంచు కుటుంబాల కు ప్రత్యేక బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి భక్తులను అక్కడికి చేరవేస్తారు.14వ తేదీ రాత్రి భక్తులు చిన్నారులు నృత్యం చేసి ఆకట్టుకుంటారు. 15వ తేదీ అచ్చంపేట నియోజకవర్గం లోని అబ్రాహాబాద్ లింగాల్ తదితర ప్రాంతాల నుండి భారీ ఎత్తున భక్తులు పాల్గొంటారు. తహసిల్దార్ వెంట డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి ఆర్ఐ అనిల్ తదితరులు ఉన్నారు.

## 13వ వార్డు అభ్యర్థి కొత్త గంగాధర్

### బిఆర్ఎస్ అభ్యర్థి విజయం



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో 13వ వార్డు అభ్యర్థి కొత్త గంగాధర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం బిఆర్ఎస్ పార్టీ నుంచి విజయం సాధించారు. వారు 13వ వార్డు కౌన్సిలర్గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పత్రం అందజేశారు. వారు గెలుపులో పట్ల టిఆర్ఎస్ నాయకులు టపాకాయలు కాలుస్తూ అభ్యర్థి కొత్త గంగాధర్ ను ర్యాలీగా టిఆర్ఎస్ నినాదాలు చేస్తూ టిఆర్ఎస్ విజయం అటు ర్యాలీ నిర్వహించారు.

## కొల్లాపూర్‌లో కాంగ్రెస్ హవా

### 1 వార్డు అభ్యర్థి పసుల సుజాత సతీష్ 611 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపు



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ లో జరిగిన మున్సిపల్ ఎన్నికలో భాగంగా శుక్రవారం వెలువడుతున్న ఫలితాల్లో జూపల్లి కృష్ణారావు గారి ఇలాకా(కొల్లాపూర్ నియోజకవర్గం)లో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతుంది.రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు గారి పిలుపు మేరకు, వారి ప్రధాన అనుచరుడైన పెద్దకొత్తపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ ఇన్చార్జ్ తీసుకున్న కొల్లాపూర్ మున్సిపాలిటీ 1 వార్డు అభ్యర్థి పసుల సుజాత సతీష్ గారు 611 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందడం జరిగింది.ఈ సందర్భంగా పెద్దకొత్తపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ , కొల్లాపూర్ మున్సిపాలిటీ 1 వ వార్డు పసుల సుజాత సతీష్ కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## సైబర్ మోసగాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### మొదటి సారి గ్రామానికి విచ్చేసిన

### ఎస్బిఐ లింగాల బ్యాంకు మేనేజర్ మృదుల్ మోహన్‌కి ఘనంగా సన్మానం



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో లింగాల ఎస్బిఐ ఆధ్వర్యంలో సైబర్ మోసగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాక్ మేనేజర్ మృదుల్ మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని అవగాహన కల్పించడం జరిగింది. గ్రామ సర్పంచ్ విజయకృష్ణ ఉపసర్పంచ్ వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నిరంజన్ వార్డ్ మెంబెర్స్ కృష్ణ నరేష్ సలేశ్వరం మరియు శ్రీకాంత్ తిరుపతయ్య గ్రామస్తులు ఘనంగా మొదటి సారి గ్రామానికి విచ్చేసినబ్యాంకు మేనేజర్ ఎస్బిఐ లింగాల కి ఈ సందర్భంగా ఘనంగా సన్మానం చేయడం జరిగింది .

# మాతా శిశు సంరక్షణకు యెన్నం హెల్త్ కిట్లు

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** ప్రజా ప్రభుత్వంలో మాతా శిశు సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రసవం అయిన నియోజకవర్గానికి చెందిన నవజాత శిశువుల కోసం ఆయన తన స్వంత నిధులతో తయారు చేయించిన యెన్నం హెల్త్ కిట్లు మరియు యెన్నం హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి ఆరోగ్యవంతమైన తల్లి, శిశువే బలమైన పునాది అని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీలు మరియు నవజాత శిశువులు సమయానికి వైద్య సేవలు పొందేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతి సేవలను మరింత బలోపేతం చేసి, తల్లులు మరియు శిశువులకు నాణ్యమైన వైద్య సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

యెన్నం హెల్త్ కిట్‌లో నవజాత శిశువుల సంరక్షణకు అవసరమైన దుస్తులు శుభ్రత కోసం అవసరమైన హైజీన్ వస్తువులు, బెడ్ , నెట్ తో





కూడిన బెడ్ ఉన్నాయి. అలాగే , తల్లి?బిడ్డల ఆరోగ్య పర్యవేక్షణకు ప్రత్యేకంగా తయారు చేయించిన యెన్నం హెల్త్ కార్డు ద్వారా శిశువుల టీకాలు, తల్లి ఆరోగ్య పరీక్షలు, ఫాలో–అప్ చికిత్సల వివరాలు నమోదు చేయబడతాయని తెలిపారు. అదనంగా, ఈ హెల్త్ కార్డు ద్వారా సంవత్సరం పాటు సూచించిన ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత చికిత్స పొందే అవకాశం కల్పించబడిందని, తద్వారా నిరంతర వైద్య పర్యవేక్షణ సాధ్యమవుతుందని ఎమ్మెల్యే వివరించారు. ఆసుపత్రిలో ప్రసూతి వార్డులను సందర్శించిన ఎమ్మెల్యే తల్లుల ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకుని, అవసరమైన సదుపాయాలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. మాతా శిశు మరణాల శాతం తగ్గించడమే తమ ముఖ్య లక్ష్యమని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలు మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయని, ప్రతి తల్లి మరియు శిశువు సురక్షితంగా, ఆరోగ్యంగా ఉండేలా తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఆర్ఓ డాక్టర్ దుర్గ, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, వైద్యులు, నర్సులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబటిపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులు చిలుక కృష్ణ రెడ్డి





**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** టిపిసిసి ఉపాధ్యక్షులు, తమిళనాడు రాష్ట్ర ఎఐసిసి పరిశీలకులు, జిల్లా డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట శాసనసభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ మరియు.తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి మరియు.రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు.లింగాల మండలం అంబటిపల్లి గ్రామంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెంచేటి శివ గారి ఆధ్వర్యంలో. అంబటిపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ నూతన కమిటీకి ఎన్నికైన కార్యవర్గానికి హృదయపూర్వక అభినందనలు అధ్యక్షులు చిలుక కృష్ణ రెడ్డి, ఉపాధ్యక్షులు: అరెకంటి ముత్యాలు, గుజ్జుల ఉపేందర్.మండల ప్రధాన కార్యదర్శులుగా నాగరాజు, కార్యదర్శి గా దేశెట్టి.ప్రధాన కార్యదర్శి దేశెట్టి మల్లేష్.కోశాధికారి శాలి.

కార్యవర్గ సభ్యులు,అశోక్ గౌడ్, అరెకంటి శివ, సైదులు, వెంకటేష్, మధు.ప్రచార కమిటీ సభ్యులుగా గుజ్జులా లాలు, భాషామోని శివ బాధ్యతలు స్వీకరించిన యువ నాయకులందరికీ శుభాకాంక్షలు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి, రాబోయే ఎన్నికల్లో పార్టీ ఘనవిజయం కోసం మనమందరం కలిసికట్టుగా, సమర్థవంతంగా పనిచేద్దాం.

ఈ కార్యక్రమం లో పాల్గొన్నా.గ్రామ పార్టీ అధ్యక్షులు అచ్యుతారెడ్డి,మండల మాజీ వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ రవికుమార్, మాజీ మంత్రి డిప్యూటీ సర్పంచ్ జనార్ధన్, జగదీష్, ప్రసాద్, భాష, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల భవనంపై సెల్‌టవర్ విద్యార్థుల భద్రతపై పెరుగుతున్న ఆందోళనలు

### విజ్ఞాన్ విశోదయ్ స్కూల్‌లో భద్రతా సందేహాలు, అధికారుల జోక్యం అవసరం

### లాభాల కోసం పిల్లల ప్రాణాలు ప్రమాదంలోనా ?




**అక్షిత న్యూస్ / గాజులరామారం :** మంగళవారం ఉదయం గాజులరామారం మిట్కాన్ గూడ ప్రాంతంలో స్వల్పంగా భూమి కంపించిన ఘటన స్థానికులను ఆందోళనకు గురి చేసిన సంగతి తెలిసిందే . తరగతి గదుల్లో పాఠాలు వింటున్న చిన్నారులు ఒక్కసారిగా గడగడలాడిన నేలతో భయంతో బయటకు పరుగులు తీయడం స్థానికులు చూసారు . ఇళ్లలో ఉన్న ప్రజలు కూడా భయాందోళనలతో వీధుల్లోకి వచ్చారు. అయితే ఇప్పుడు తాజాగా ఈ ఘటనలో మరింత ఆందోళన కలిగించిన అంశం ఏమిటంటే, విజ్ఞాన్ విశోదయ్ పాఠశాల భవనం పైభాగంలో ఏర్పాటు చేసిన భారీ సెల్‌టవర్. కింద అంతస్తులో తరగతులు నిర్వహిస్తుండగా, పైకప్పుపై ఉన్న టవర్ భూమి కంపించిన వేళ స్వల్పంగా ఊగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ దృశ్యం విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను కలవరపరిచింది. ఒకవేళ మరింత బలమైన కంపనలు సంభవిస్తే భవన నిర్మాణ భద్రత ఎలా ఉంటుందనే ప్రశ్నలు ఇప్పుడు తలెత్తుతున్నాయి. విద్యాసంస్థలు పిల్లల భవిష్యత్తుకు పునాది వేసే ప్రదేశాలు. అలాంటి చోట భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఉండాల్సిందే. కానీ ఆర్థిక లాభాల కోసం విద్యార్థుల ప్రాణ భద్రతను పక్కనబెట్టి సెల్‌టవర్ కొనసాగించడం ఎంతవరకు సమంజసం అనే చర్చ స్థానికంగా జోరుగా సాగుతోంది. తల్లిదండ్రులు తమ పిల్లలను ఇలాంటి పరిస్థితుల్లో పాఠశాలకు పంపడంపై పునరాలోచనలో ఉన్నారు. పరీక్షలు ముగిసిన తరువాత వచ్చే విద్యాసంవత్సరంలో ఇతర పాఠశాలలకు మార్పిడి చేసే ఆలోచనలో చాలామంది ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో విద్యాశాఖ అధికారులు తక్షణం స్పందించి, భవన నిర్మాణ స్థిరత్వంపై సాంకేతిక నిపుణులతో సమగ్ర పరిశీలన చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే విద్యార్థుల భద్రత దృష్ట్యా సెల్‌టవర్‌ను తొలగించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అడవిని నరికి రోడ్డు? ఎవరి అనుమతితో?

**వేలాది టేకు చెట్ల నరికివేత? బాధ్యులెవరు?**

**అటవీ పరిరక్షణలో అధికారుల వైఫల్యం? ప్రజల్లో ఆగ్రహం**

**పర్యావరణానికి పెను ముప్పు? మణుగూరులో ఆందోళన**

**న్యాయపోరాటానికి సిద్ధమైన అక్షర మహిళా మండలి**

**ఇసుక ర్యాంపుల కోసం రిజర్వ్ ఫారెస్ట్‌లో అనధికార రహదారి నిర్మాణం**

**టి ఎస్ ఎఫ్ డి సి చైర్మన్ పొదెం వీరయ్యకు రేణుక అక్షర మహిళా మండలి వినతిపత్రం**



**భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో అటవీశాఖ పరిధిలో జరుగుతున్న అటవీ అక్రమాలపై రేణుక అక్షర మహిళా మండలి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇసుక ర్యాంపుల నిర్వహణ కోసం రిజర్వ్ ఫారెస్ట్ భూమిలో అనధికారంగా భారీ స్థాయిలో చెట్లను నరికి రహదారి నిర్మించారని మండలి ఆరోపించింది.మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ శుక్రవారం ఉదయం పసరాలో తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ టీఎస్ ఎఫ్డిసి చైర్మన్ పొదెం వీరయ్యను కలిసి వినతిపత్రం సమర్పించారు. మణుగూరు అటవీ డివిజన్ పరిధిలోని చిన్నరాయగూడెం, కోడి ముత్తయ్య గుంపు ప్రాంతాల్లో సుమారు 5 కిలోమీటర్ల పొడవు, 30 అడుగుల వెడల్పుతో రిజర్వ్ ఫారెస్ట్ భూమిని చట్టవిరుద్ధంగా తొలగించి రహదారి నిర్మించారని తెలిపారు.ఇసుక బినామీలతో అటవీ అధికారులు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వేలాది టేకు, స్థానిక విలువైన చెట్లను నరికి అడవిని బీడుగా మార్చేశారని పేర్కొన్నారు. 'పాత రహదారి' పేరుతో కోర్టును, చట్టాలను పక్కదారి పట్టించి అనుమతులు పొందినట్లు చూపించి అక్రమానికి మార్గం సుగమం చేశారని ఆరోపించారు.ఈ నిర్మాణాల వల్ల పర్యావరణ సమతౌల్యం దెబ్బతింటుందని, అడవి జంతువుల సంచారానికి ఆటంకం కలుగుతోందని మండలి సభ్యులు తెలిపారు. భారీ ఇసుక లారీల రాకపోకలతో గ్రామాల్లో ధూళి కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు తగ్గిపోవడం, వర్షపాతం విధానంలో మార్పులు రావడం వంటి దీర్ఘకాలిక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ అంశంపై పలుమార్లు అటవీ అధికారులను కలిసి ఫిర్యాదు చేసినా స్పందన లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నరికిన చెట్ల వివరాలను న్యాయస్థానానికి తెలియజేయకుండా దాచిపెట్టారని కూడా ఆరోపించారు.వినతిపత్రాన్ని స్వీకరించిన టీఎస్ ఎఫ్డిసి చైర్మన్ పొదెం వీరయ్య ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, తప్పు చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అటవీ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎటువంటి అక్రమాలకు సహకారం ఉండదని తెలిపారు.ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండీ షబానా, కోరి శ్యామల, దేరంగుల సుజాత, రెడ్డిబోయిన రేణుక, కన్నాపురం వసంత, కన్నాపురం శైలజ, లక్కింశెట్టి హేమలత తదితరులు పాల్గొన్నారు.అవసరమైతే ఈ అంశంపై న్యాయపోరాటానికి దిగుతామని, అటవీ పరిరక్షణ కోసం ప్రజలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని మండలి ప్రతినిధులు స్పష్టం చేశారు.

# సత్తుపల్లి, కల్లూరు పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం

**ఖమ్మం జిల్లాలో రెండు మున్సిపాలిటీలు ఉన్న సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ**

**విజేతలకు శుభాకాంక్షలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎమ్మెల్యే మట్టా రాగమయి దంపతులు,టిజిఐడిసి చైర్మన్ మువ్వా**







**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి, కల్లూరు పురపాలక సంఘాలకు ఈ నెల 11 న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులు మెజారిటీ సీట్లు గెలిచి పురపాలక సంఘాలను కైవసం చేసుకున్నారు.సత్తుపల్లి లో మొత్తం 23 వార్డులకు 17 వార్డులు గెలుపొందారు.బిఆర్ ఎస్ 06 వార్డుల్లో గెలిచింది.కల్లూరు లో మొత్తం 20 వార్డులకు 12 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు.బిఆర్ ఎస్ 07, స్వతంత్ర అభ్యర్థి 01 గెలిపొందారు.13 వ తేదీ శుక్రవారం జరిగిన ఓట్ల లెక్కింపు లో రెండు మున్సిపాలిటీలలో విజయం సాధించిన అభ్యర్థులు...

**సత్తుపల్లి మున్సిపాలిటీ**

1- మట్టా ప్రసాద్( కాంగ్రెస్ ) మెజార్టీ :284,2-వీరపనేని రాధికా.బాబి (బిఆర్ఎస్)104,3- బొంతు సుమలత ( కాంగ్రెస్) 270 ,4- గ్రాండ్ మౌలాలి ( కాంగ్రెస్)53 .5-హకీమ్ ఫాషా (కాంగ్రెస్) 82.6- తోట సుజలరాణి ( కాంగ్రెస్) 241 ,7-నసీమా షరీఫ్ (కాంగ్రెస్) 27 ,8-శరత్ చంద్ర ( కాంగ్రెస్) 392, 9- జగన్నాథం శ్రీను ( కాంగ్రెస్) 250 ,10-మట్టా దేవ జ్యోతి ( కాంగ్రెస్) 330,11- జాన్ మహమ్మద్ మిర్జా 99(బిఆర్ ఎస్),12- జొన్నలగడ్డ లత (బిఆర్ ఎస్)140 ,13-ఉప్పు నాగమణి (కాంగ్రెస్)276,14- కూసం పూడి మహేష్ (బిఆర్ ఎస్) 140,15-దూదిపాల రాంబాబు( కాంగ్రెస్) 60,16-జొన్నలగడ్డ శ్రీనివాసరావు (కాంగ్రెస్) 07 ,17-కొత్తూరు తులసి ( బి ఆర్ఎస్)120,18-పరసా మానస ( కాంగ్రెస్) 90,19- కర్నాటి విజయ కుమారి ( కాంగ్రెస్ )265,20- బెల్లంకొండ రాము (బి ఆర్ ఎస్ )142 ,21-మందపాటి ప్రభాకర్ రెడ్డి(కాంగ్రెస్ )55,22-రెహానా బేగం (కమల్ పాషా ) కాంగ్రెస్ 280 మెజారిటీ,23-విరివాడ అపర్ణ ( కాంగ్రెస్) 47 ఓట్లు మెజారిటీ సాధించారు.సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 23 వార్డులకు కాంగ్రెస్ పార్టీ 17,బిఆర్ ఎస్ 06 వార్డుల్లో విజయం సాధించారు.

**కల్లూరు మునిసిపాలిటీ**

1 వ వార్డు-జిల్లెల స్వాతి( కాంగ్రెస్) 92 ఓట్ల మెజారిటీ,2- బీరెల్లి మాధవరావు (కాంగ్రెస్) 137,3- దాసరి సుధారాణి (కాంగ్రెస్) 07 ,4- భూక్య రాంబాయి (కాంగ్రెస్)115,5- శీలం కోటేశ్వరి (కాంగ్రెస్)232,6- బానోత్ మారోని (కాంగ్రెస్) 246,7-ధరావత్ మోహన్ నాయక్ (కాంగ్రెస్)04,8- లక్కినేని రఘు (బిఆర్ ఎస్) 96,9- కళ్యాణపు నవ్య (బిఆర్ ఎస్) 41 ,10-పెద్దబోయిన లక్ష్మి నరసింహారావు( కాంగ్రెస్)42,11-కృష్ణంశెట్టి లక్ష్మి (కాంగ్రెస్) 51, 12 - మహమ్మద్ ఇస్మాయిల్ (బిఆర్ ఎస్)99,13- దారాల చిన్న లక్ష్మి (బిఆర్ ఎస్) 52,14-సయ్యద్ రేష్మా (బిఆర్ ఎస్) 181,15 -యాస నాగమణి (కాంగ్రెస్ ) 76 ,16- ఉబ్బన రాంబాబు (ఇండిపెండెంట్ అభ్యర్థి) 66,17- కనపర్తి శ్యామల (బిఆర్ ఎస్) 24 , 18- పెదకండి కృష్ణయ్య (బిఆర్ ఎస్),19- కంభంపాటి రాధా (కాంగ్రెస్)అభ్యర్థి 119,20వ వార్డు గుండ్ల పుల్లారావు (కాంగ్రెస్) 32 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 20 వార్డులలో కాంగ్రెస్ పార్టీ 12, బిఆర్ ఎస్ 07, స్వతంత్ర అభ్యర్థి01 స్థానంలో విజయం సాధించారు.

## పాఠశాలల ఆకస్మిక తనిఖీ

**మండల విద్యాధికారి బషీర్ అహ్మద్**



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని యుపిఎస్ అప్పయిపల్లి ,యుపిఎస్ చెన్నంపల్లి, పిఎస్ పద్మా నపల్లి.పాఠశాలలను మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించడం జరిగింది. ఎఫ్ ఎల్ ఎస్ బోధనపై మూడవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని సూచించడం జరిగిందిప్రతి ఒక్క ఉపాధ్యాయుడు టీచింగ్ డైరీ ప్రకారం విద్యా బోధన చేయాలని సూచించడం జరిగింది. ఎఫ్ ఆర్ ఎస్ హాజర్ పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించడం జరిగింది. మధ్యాహ్నం భోజనం క్రమం తప్పకుండా మెనూ ప్రకారం అందించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబనికి ఆర్థిక సహాయం ,బియ్యం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తలసాని వెంకట చల్మా రెడ్డి



**కల్వకుర్తి అక్షిత న్యూస్:** మార్చాల గ్రామంలో గుద్దటి బాలస్వామి తల్లి గుద్దటి బాలమ్మ మరణించడం జరిగింది ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న తలసాని వెంకట చల్మా రెడ్డి వెంటనే మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 5,000/వేల రూపాయల నగదు సహాయం మరియు 25 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సందడి పర్వత్ రెడ్డి సికిందర్, మాజీ ఎంపిటిసి జలాల్, మాజీ వార్డు సభ్యులు అదిరాల వెంకటయ్య, బాలకృష్ణ గౌడ్, డీలర్ రవి, పల్స రామచంద్రయ్య గౌడ్, ఖలీల్, వజ్ర లింగం, మేకల పాండు, శ్రీకాంత్ రెడ్డి, పోలే రవి, రత్నం, శ్రీశైలం, శివ తదితరులు పాల్గొన్నారు.

## చెంచు కుటుంబాలు బౌరాపూర్ జాతరకు వెళ్లేందుకు ఐదు బస్సులు కేటాయింపు

**మహిళా సమైక్య ఏపీఎం విజయ**

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నేడు లింగాల మండల పరిధిలోని అప్పాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో జరగబోయే బౌరాపూర్ జాతర కు అచ్చంపేట ఆర్టీసీ డిపో నుండి ఐదు బస్సులు కేటాయించి నట్లు లింగాల మండల మహిళా సమైక్య ఏపీఎం విజయ తెలిపారు.లింగల్ పట్టణంలో . మరియు వివిధ గ్రామాలలో చెంచులు జీవిస్తున్న గ్రామాలకు ఆర్టీసీ బస్సులు వెళ్లి అక్కడ ఉన్నటువంటి చెంచు కుటుంబాల అందరిని బవురాపూర్ జాతరకు చేరవేసేందుకు బస్సులు సిద్ధం చేసినట్లు ఏపీఎం 14వ తేదీ ఉదయం బయలుదేరి 15వ తేదీ తిరిగి వారి వారి గ్రామాలకు చేరవేసేందుకు సిద్ధం చేసినట్లు తెలిపారు. మండలంలోని ఐదు రూట్ లకు బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇట్టి విషయాన్ని అన్ని గ్రామాల చెంచు కుటుంబాలు అందరు కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అప్పాయిపల్లి. ఎర్ర పెంట శ్రీరంగాపూర్ దారారం రాయవరం హౌస్ లికుంట సురాపూర్ లింగాల. ఇట్టి రూట్ లకు సీసీలు కేటాయించినట్లు తెలిపారు.

# సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన బిఆర్ఎస్ శ్రేణులు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** సైబరాబాద్ మునిసిపల్ తొలి కమిషనర్ జి సృజన ఐఏఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు, మహిళా నేతలు శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి , కొండాపూర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ అల్లావుద్దీన్ పటేల్, చారి , లక్ష్మీ, కమల, రాము, షబ్బీర్ , ముఖీద్, కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించగలరని సైబరాబాద్ కమిషనర్ ని కోరిన మిద్దెల మల్లారెడ్డి అందుకు కమిషనర్ స్పందించి శేరిలింగంపల్లి సర్వతోముఖాభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీల నాయకుల సలహా సూచనలు పరిగణలోకి తీసుకుని అభివృద్ధికి అన్నీ విధాల సహకరిస్తాం అని తెలిపారు. ఈ సందర్భంగా వారికి మిద్దెల మల్లారెడ్డి ధన్యవాదాలు తెలియజేసారు.

# స్వతంత్ర అభ్యర్థిగా కర్రీ సుబ్బారావు సంచలన గెలుపు



**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ పురపాలక ఎన్నికల ఫలితాల్లో 18వ వార్డు ఫలితం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. కాంగ్రెస్ పార్టీ టికెట్ నిరాకరించడంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన కర్రీ శివ సుబ్బారావు వార్డు ప్రజల అండతో తన సత్తా చాటారు. హోరాహోరీగా సాగిన ఓట్ల లెక్కింపులో తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి ఉప్పుగండ్ల శ్రీనివాసరావుపై 20 ఓట్ల స్వల్ప మెజారిటీతో విజయం సాధించారు. పార్టీ అండ దండలు లేకపోయినా, వార్డు ప్రజలే తనను గెలిపించుకుంటారన్న ఆయన నమ్మకం నిజమైంది. అదేవిధంగా బద్దం భద్రారెడ్డి కార్యాలయంలో వార్డు ప్రజల ముందు కన్నీరు పెట్టిన దృశ్యాలు గెలుపుకు ప్రధాన కారణమయ్యాయి. శుక్రవారం ఫలితం వెలువడగానే సుబ్బారావు అనుచరులు, వార్డు ప్రజలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు.

# ఆపదల్లో ఆపన్న హస్తం

## కష్టంలో అండగా నిలిచిన మేముసైతం



**మందమర్రి రూరల్, అక్షిత న్యూస్ :** మందమర్రి మండలంలోని రాజీవ్ నగర్ కాలనీలో ఇటీవల మాటేటి చంద్రయ్య మృతి చెందగా, ఆయన కుటుంబం అనాథ స్థితిలోకి వెళ్లింది. ఈ విషయాన్ని తెలుసుకున్న మేముసైతం స్వచ్ఛంద సేవా సంస్థతో పాటు రాజీవ్ నగర్ కాలనీ వాసులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. చంద్రయ్య కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో మేముసైతం సంస్థ, కాలనీ వాసులు కలిసి 32,000 వేల రూపాయల విరాళాలు సేకరించారు. ఈ మొత్తాన్ని శుక్రవారం చంద్రయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేముసైతం సంస్థ అధ్యక్షుడు బుబత్తుల శ్రీనివాస్, కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు బోరిగం వెంకటేష్, జక్కని సత్యనారాయణ, పత్తిపాక రాజయ్య, గాదంగి రాజయ్య, ముదాం నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని చాటుతున్నాయని పాల్గొన్న వారు పేర్కొన్నారు.

# ఓటర్ల తీర్పు తారుమారు..

## కొత్త వ్యక్తి మున్సిపల్ చైర్మన్ పదవిరేస్ లో?

## ముగిసిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు...




**ఆర్మూర్,అక్షిత ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్మూర్లో కాంగ్రెస్ పార్టీ యొక్క రూపు రేఖలు మార్చి చైర్మన్ పీఠంపై గురిపెట్టిన వ్యక్తి ఓడిపోవడం ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశం గా మారింది.

రసవత్తరంగా సాగిన మున్సిపల్ ఎన్నికల పోరులో ఫలితాలు ఊహించని ఆశజానకంగా మారాయి. మున్సిపల్ చైర్మన్ పీఠానికి ఊహించిన వ్యక్తి కాకుండా వేరే వారికి చేరేలా ఉంది. మొత్తం 36 స్థానాలకు గాను వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు కాంగ్రెస్ 19,బిజెపి 08, బిఆర్ఎస్ 05, ఇండిపెండెంట్ 03,ఎంఐఎం 01, గెలుపొందారు. ఇక కొత్తవారికి ఛైర్మన్ పదవి దక్కే అవకాశం. ఊహకు అందని అందరి అంచనాలను తారుమారు చేసిన ఆర్మూర్ ఓటరు మహాశయులు.

గెలుపొందిన అభ్యర్థులు వార్డుల వారిగా సురయ్య ఫాతిమా (స్వతంత్ర అభ్యర్థి), జగన్నాథ్ నాగేంద్ర (కాంగ్రెస్),యామాద్రి కవిత - భాస్కర్ (బిజెపి), సర్కెల్లి సృజన్ (కాంగ్రెస్), బండారి గీత-ప్రసాద్ (కాంగ్రెస్), చెర్ల మమత గంగూలి గౌడ్ (కాంగ్రెస్), ఖందేశ్ ప్రశాంత్ కుమార్ (బిజెపి), డిచ్పల్లి శారద (బిఆర్ఎస్), పోచంపాడు శ్రీనివాస్ (బిజెపి), నయీమ్ మహమ్మద్ (బి ఆర్ ఎస్), కాట్పల్లి వెంకట్ రెడ్డి (కాంగ్రెస్), తాటి నీలిమ హనుమాన్లు (కాంగ్రెస్), కోడిగల మల్లయ్య (కాంగ్రెస్), షేక్ సైఫ్- సోను (కాంగ్రెస్), గోనే లహరి (కాంగ్రెస్), దొండి కవిత- ఈశ్వర్ (బిజెపి), రెహమత్ ఉన్నిసా (బి ఆర్ ఎస్), చెంచు శ్రావణ్ (బిజెపి), దియా అగర్వాల్ (స్వాతంత్ర అభ్యర్థి), అరిఫా ఖనం (కాంగ్రెస్), బొల్లం అనూష (బిజెపి), హర్షది బేగం- జహీర్ అలీ (ఎంఐఎం పార్టీ), బొట్టు రాజు (బిజెపి), మేడిదల వెంకట్ గౌడ్ (రవి గౌడ్) (కాంగ్రెస్), గుణపాల భూపేందర్ (కాంగ్రెస్), జో శీను (కాంగ్రెస్), సమీనా బేగం - ఇలియాస్ (స్వాతంత్ర అభ్యర్థి), నజియా తాసిల్ అజీమ్ (బి.ఆర్.ఎస్), బాత్ నాసే తిరుమల భారత్ గ్యాస్ సుమన్ (కాంగ్రెస్), గుంజల పృథ్వీ రాజ్ (బి ఆర్ ఎస్), బొప్పెన ప్రసాద్ (కాంగ్రెస్), బోచ్కార్ పాన్ శీను (బిజెపి), బోగడమీడి రాణి సుమన్ (కాంగ్రెస్), నర్మే నవీన్ (కాంగ్రెస్), సడక్ వినోద్ (కాంగ్రెస్), బరడ్ గంగామణి (కాంగ్రెస్).

# అమ్మ మాట విన్నారు....ఆదరించారు

## కోదాడ మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా రెపరెప...

## 27 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం...

## మూడంటే మూడుతోనే సరిపెట్టుకున్న బిఆర్ఎస్...

## పనిచేయని మాజీ ఎమ్మెల్యే బొల్లం ఎత్తుగడలు

## పార్టీతిరస్కరించిన....స్వతంత్ర అభ్యర్థులను ఆదరించిన వార్డు జనం....

## 18,20,25,29, 34 వార్డుల్లో స్వతంత్ర అభ్యర్థుల విజయం...

## వాసనలేని కమలం....

## రెండుసార్లు ఓడిన వారిని మూడోసారి మురిపించిన జనం....

## ముచ్చటగా మూడోసారి గెలిచిన 15వ వార్డ్ కౌన్సిలర్ షఫీ......



**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ మునిసిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా రెప రెప లాడింది. అసెంబ్లీ ఎన్నికల్లో చూపించిన జోరు నే తిరిగి కోదాడ పట్టణ ఓటర్లు కాంగ్రెస్ కు చూపించారు. కోదాడ మునిసిపల్ ఎన్నికల్లో పార్టీ గెలుపు ను ఎమ్మెల్యే పద్మావతి సవాలుగా తీసుకున్నారు. వార్డు వార్డు తిరిగి అభివృద్ధి కి కట్టుబడి ఉన్నా... అమ్మ గా చెబుతున్న కాంగ్రెస్ కౌన్సిలర్ లను గెలిపించండి అన్న మాటలని బిడ్డలు ఉన్నారు. దాదాపు అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల కు మెజార్టీ ఇచ్చారు. ఇటీవల కాంగ్రెస్ ను ఢీ కొట్టే ఎత్తుగడ లో మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి ల పై గులాబీ నేత మాజీ ఎమ్మెల్యే బొల్లం చేసిన ప్రచారాలు రవ్వంత కూడా ప్రభావం చూప లేదు. కేవలం మూడు అంటే మూడు చోట్ల మాత్రమే విజయం సాధించారు. 1, 3, 4, 7, 11, 14, 15, 16, 17, 19, 21, 22, 24, 26, 27, 31, 32, 35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. 5,910, వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. ఈ ఫలితాలతో మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఆధిక్యం స్పష్టమైంది. బీజేపీ రెండు మూడు స్థానాల్లో పోటీ చేసిన వాసన లేకుండా పోయింది.



# రామకృష్ణాపూర్ గని విస్తరణకు కీలక ముందడుగు

## పరిహార అటవీ పెంపకంపై క్షేత్రస్థాయి పరిశీలన



మందమర్రి రూరల్, అక్షిత న్యూస్ : మందమర్రి ఏరియా పరిధిలో ప్రతిపాదిత రామకృష్ణాపూర్ ఉపరితల గని విస్తరణకు సంబంధించి సేకరించాల్సిన అటవీ భూమికి బదులుగా, సమాన విస్తీర్ణంలో పరిహార అటవీ పెంపకం చేపట్టేందుకు అటవీయేతర భూమి కేటాయింపుపై అటవీ శాఖ,సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ అధికారులు సంయుక్తంగా స్థల పరిశీలన నిర్వహించారు.ఈ పరిహార అటవీ పెంపకానికి అనుకూలంగా శ్రీరాంపూర్ ఏరియాలోని శ్రీరాంపూర్ ఉపరితల గని డంప్ యార్డ్ కోసం సింగపూర్ గ్రామంలో సింగరేణి సంస్థ సేకరించిన డంప్ ప్రాంతాన్ని ప్రతిపాదించారు. ఆ భూమి భౌగోళిక స్థితి, విస్తీర్ణం, మట్టిగుణాలు, నీటి లభ్యత, చేరుకునే సౌకర్యాలు, భవిష్యత్తులో అటవీ అభివృద్ధి అవకాశాలు వంటి అంశాలను అధికారుల బృందం సమగ్రంగా పరిశీలించింది.ఈ స్థల పరిశీలనలో అడిషనల్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సి. శరవణన్, డిప్యూటీ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సంహిత, కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వై. శాంతారాం, మంచిర్యాల జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, ఫారెస్ట్ అడ్వైజర్, మాజీ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మోహన్ చంద్ర పర్గైన్, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునుగంటి శ్రీనివాస్, ఎస్టేట్స్ జనరల్ మేనేజర్ లక్ష్మీపతి గౌడ్ పాల్గొన్నారు.పరిశీలన అనంతరం అటవీ శాఖ అధికారులు భూమి అనుకూలతపై తమ సాంకేతిక అభిప్రాయాలను వెల్లడించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, అవసరమైన ప్రమాణాలు, పర్యావరణ నిబంధనలను పాటిస్తూ తదుపరి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.అనంతరం కేకే ఓసీ డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. ఉదయం యెల్లందు క్లబ్‌లో అటవీ శాఖ, సింగరేణి అధికారులు మొక్కలు నాటారు. అనంతరం ప్రతిపాదిత రామకృష్ణాపూర్ ఓసీ ఫేజ్?02కు కేటాయించిన స్థలాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి కేకే?05 గనిని సందర్శించారు.సింగరేణి సంస్థ గనుల విస్తరణతో పాటు పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యత ఇస్తూ, చట్టపరమైన అన్ని అనుమతులు పొందిన అనంతరం మాత్రమే పనులు కొనసాగిస్తుందని అధికారులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం జీ.ఎల్. ప్రసాద్, డిప్యూటీ జనరల్ మేనేజర్ (సర్వే) దేశాయ్, అటవీ అధికారి నవీన్, ఎస్టేట్ అధికారి నవనీత్, జూనియర్ సర్వే అధికారి నరేష్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# ఆకోజు వెంకటయ్యకు నివాళులర్పించిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ



వరంగల్, అక్షిత బ్యూరో: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన జిల్లా కమిటీ సభ్యుడు ఆకోజు సాంబయ్య, తండ్రి ఆకోజు వెంకటయ్య దశదినకర్మ సందర్భంగా వారి స్వగ్రామమైన వర్ధన్నపేట పరిధిలోని రామవరం గ్రామానికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళు లర్పించడం జరిగింది.

శోకసముద్రంలో ఉన్న ఆ కుటుంబాన్ని వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షులు జక్కుల విజయకుమార్, ప్రధాన కార్యదర్శి బొట్ల స్వామి దాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ పాలడుగుల సురేందర్, నిర్మల సంయుక్త కార్యదర్శి భావండ్లపల్లి కిరణ్ కుమార్ పరామర్శించి వారికి ధైర్యంగా ఉండాలని చెప్పి వెంకటయ్య జ్ఞాపకాలు ఎప్పటికీ తమతో పదిలంగా ఉంచుకొని వారి అడుగుజాడల్లో నడిచేందుకు కృషి చేసి పిల్లల ఎదుగుదలకు ధైర్యం తెచ్చుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో స్థానికులు సాంబయ్య సోదరీమణులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిర్ముడి మహా పడి పూజ

## దేశమని కృష్ణయ్య గురుస్వామి ఆధ్వర్యంలో



జడ్చర్ల, అక్షిత న్యూస్: జడ్చర్ల పట్టణంలోని శాంతినగర్ లో ఉన్న శ్రీ మార్కండేయ స్వామి దేవాలయంలో మహా పడిపూజ ఘనంగా జ్యోతిర్ముడి మరియు ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ మరియు శివపార్వతుల కళ్యాణం మరియు శోభాయాత్ర నిర్వహించడం జరిగినది. వివిధ జిల్లాల నుండి శివ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని శివనామస్మరణంతో మారు మోగినది , ముఖ్య అతిథులుగా ఇట్టి కార్యక్రమంలో కృష్ణయ్య గురు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది ముఖ్య అతిథులుగా బాధిమి శివకుమార్ మాజీ నాటక రంగ చైర్పర్సన్, , ఆలె జైపాల్ రెడ్డి గురుస్వామి, మల్లేష, నరేష్, సాయి, శివ, సురేష్ స్వామి , వార్డు కౌన్సిలర్ గుంటికాడ చైతన్య, పిట్టల మురళి మాజీ మార్కెట్ చైర్మన్, మరియు శ్రీరామ్ ఇన్స్పెక్టర్ ,శివ స్వాములు శ్రీశైలం, నవీన్, కార్తీక్ ప్రజలు వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.


## నక్కలపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో

# స్వయం పరిపాలన దినోత్సవం...

## గ్రామ సర్పంచ్ మొట్టే కురుమయ్య

కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి: పెద్దకొత్తపల్లి మండలం, నక్కలపల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నక్కలపల్లి గ్రామ సర్పంచ్ మోట్టే కురుమయ్య, విశిష్ట అతిథిగా మాజీ ఉప సర్పంచ్ మేకల మల్లేశ్ హాజరవ్వడం జరిగింది. నేటి విద్యార్థులే రేపటి బావి భారత పౌరులు కాబట్టి





గ్రామ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా వారిచేత విద్య బోధించి ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ గా పూజ, జిల్లా విద్యాధికారిగా బేబీ, మండల విద్యాధికారిగా మీనాక్షి, ప్రధాన ఉపాధ్యాయురాలుగా పావని, ఐదు మంది ఉపాధ్యాయురాలు విధులు నిర్వహించి స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. కార్యక్రమములో ప్రధానోపాధ్యాయురాలు శరణ్య ,ఉపాధ్యాయురాలు మహేశ్వరి,గ్రామ వార్డు మెంబర్స్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.పి శంకర్ స్కూల్ చైర్మన్ నీలం అల్లిమ్మ మాజీ వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి అంగన్వాడి టీచర్ ఆశ వర్కర్ విద్యార్థులు తదితులు పాల్గొన్నారు.

# ముగిసిన జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్-2025 పోటీలు

### జిల్లా యువజన మరియు క్రీడల అధికారి సీతారాం



**నాగర్ కర్నూల్ ,అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము వారు గ్రామీణ క్రీడకారులను ప్రోత్సహించడానికి సెకండ్ ఎడిషన్ చీఫ్ మినిస్టర్స్ కప్ 2025ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించారు. జిల్లాలో గల క్రీడకారులందరికి జూనియర్, సిబ్ జూనియర్ మరియు సీనియర్ విభాగాలలో గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో, అసెంబ్లి నియోజకవర్గము స్థాయిలో నిర్వహించబడినది. అసెంబ్లి నియోజకవర్గము స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను మరియు టీములను తేది:09-02-2026 నుండి 12-02-2026 వరకు జిల్లా స్థాయిలో ఈ క్రింది క్రీడ విభాగాలలో పోటీలను నిర్వహించడమైనది. వాటి వివరములు.

09-02-2026 తేది నాడు జెడ్పి హై స్కూల్ (బాలుర) గ్రౌండ్, నాగర్‌కర్నూల్ నందు 1) కబడ్డీ, 2) ఖో-ఖో, 3) యోగా, 4) చెస్ , 5) వాలీ బాల్, 6) స్కేటింగ్.

09-02-2026 తేది నాడు బాలుర ఉన్నత పాఠశాల, కల్వకుర్తి నందు అథ్లెటిక్స్.

10-02-2026 తేది నాడు జెడ్పి హై స్కూల్ (బాలుర) గ్రౌండ్, నాగర్‌కర్నూల్ నందు 1) ఫుట్‌బాల్, 2) కరాటే, 3) వుషు, 4) టైక్వాండో, 5) కిక్‌బాక్సింగ్, 6) బాక్సింగ్, 7) పవర్ లిఫ్టింగ్.

10-02-2026 తేది నాడు జెపి నగర్ రెసిడెన్షియల్ స్కూల్ కల్వకుర్తి నందు హ్యాండ్‌బాల్.

10-02-2026 తేది నాడు మినీ స్టేడియం గ్రౌండ్, కొల్లాపూర్ నందు 1) క్యారమ్, 2) బాస్కెట్‌బాల్.

10-02-2026 తేది నాడు సిపిఎం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కల్వకుర్తి నందు నెట్‌బాల్.

10-02-2026 తేది నాడు పబ్లిక్ క్లబ్, ఎదురుగా పోలీస్ స్టేషన్, అచ్చంపేట్ నందు బ్యాడ్మింటన్.

10-02-2026 తేది నాడు రెసిడెన్షియల్ స్కూల్ & కాలేజ్ గ్రౌండ్, ఉప్పునుంతల రోడ్, అచ్చంపేట్ నందు బాల్ బ్యాడ్మింటన్.

12-02-2026 తేది నాడు జెడ్పి హై స్కూల్ (బాలుర) గ్రౌండ్, నాగర్‌కర్నూల్ నందు 1) సైక్లింగ్, 2) రెజ్లింగ్, 3) హాకీ, 4) జూడో.

12-02-2026 తేది నాడు బాలుర ఉన్నత పాఠశాల, కల్వకుర్తి నందు అత్యపత్య మొదలకు క్రీడలను విజయవంతముగా నిర్వహించి ముగించడమైనది.

జిల్లా స్థాయిలో గెలుపొందిన వారికి బహూమతులను మరియు సర్టిఫికేట్లను ప్రధానము చేయడమైనది. మరియు జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను ఎంపిక చేసి తేది.20-02-2026 నుండి 23-02-2026 వరకు జరుగబోయే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో పాల్గోనుటకు పంపబడును.

## 24 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి యువ కిశోరం చలపాటి శివకృష్ణ విజయం



**కోదాడ అక్షిత ప్రతినిధి:** 24 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి యువ నాయకుడు చలపాటి శివకృష్ణ బి ఆర్ ఎస్ అభ్యర్థి గట్ల కోటేశ్వరరావు పై పోరాడి విజయం సాధించారు ఈ సందర్భంగా గెలుపొందిన అభ్యర్థి చలపాటి శివకృష్ణ మాట్లాడుతూ వార్డులలో యువత ,మహిళలు, పేద వర్గాలతో, బలమైన అనుబంధం ఉందని అందుకే నా గెలుపుకు ప్రధాన కారణమని వార్డు ప్రజలకు రుణపడి ఉంటానని వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని వారు తెలిపారు.అదేవిధంగా నా గెలుపుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు వార్డు ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు

## డెంగ్యూ వ్యాధి నివారణ చర్యలు చేపట్టాలి

### జిల్లా మలేరియా అధికారి



**వరంగల్, అక్షిత బ్యూరో:** శుక్రవారం మహానగర పాలక సంస్థ పరిధిలోని దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి ఎంహెచ్ నగర్ లో నమోదైన డెంగ్యూ పాజిటివ్ బాధితుల ఇంటికి జిల్లా మలేరియా అధికారి రజిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

డెంగ్యూ వ్యాధిగ్రస్తుడు హర్ష ను ఆరోగ్య వివరాలు తెలుసుకుని, డెంగ్యూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యాధి నిరోధక చర్యల గురించి తెలియజేశారు.

దోమలు వ్యాప్తి చెందకుండా ఉండటానికి నీటి నిలువలను తొలగించాలని వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డా,భరత్, సిబ్బంది విజయేంద్ర కుమార్, సదానందం, పబ్లిక్ హెల్త్ మేనేజర్ జన్ను కోర్నెలు, శోభ ఆశాలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లింగాల పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగాలలో ఈరోజు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది.

ప్రధానోపాధ్యాయురాలుగా భార్గవి విద్యాశాఖ మంత్రిగా మీనాక్షి ఆర్డీఓగా దీపిక కలెక్టర్గా భవ్య డిప్యూటీ కలెక్టర్గా జగన్ డీఈవోగా మమత డిప్యూటీ డిఈఓ గా సుధ ఎంఈఓ గా కురుమయ్య వ్యవహరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యా అధికారి శ్రీ బషీర్ అహ్మద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బి కొండయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు బౌరాపూర్ జాతరకు మంత్రి సీతక్క రాక



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** మహాశివరాత్రి సందర్భంగా నల్లమల అభయారణ్యంలోని బౌరాపూర్లో జరిగే శివపార్వతుల కళ్యాణ వేడుకలకు రాష్ట్ర మంత్రి సీతక్క 15 న హాజరుకానున్నారు. గిరిజన సంప్రదాయాల ప్రకారం జరిగే ఈ ఉత్సవాల్లో ఆమె పాల్గొంటారని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు. ఆదివాసుల ఆరాధ్య దైవమైన మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

## మొక్కల పెంపకం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్



**నడిగూడెం, అక్షిత న్యూస్:** మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలోని నర్సరీలో మొక్కల పెంపకంకు సంబంధించిన పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు పెంపకంలో జాగ్రత్తలు పాటించి, వేసవికాలం దృష్ట్యా నర్సరీలో నాటిన మొక్కలకు ఉదయం సాయంత్రం వాటర్ స్ప్రే చేసి, ప్రతి మొక్కను సంరక్షించాలని వన సేవకురాలు లక్ష్మికి సూచించారు.ప్రతి ఒక్కరు తమ ఇళ్లలో చెట్లను నాటి పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాలని కోరారు.

## కల్వకుర్తి మునిసిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయకేతనం

### మున్సిపల్ చైర్మన్‌గా బృంగి రత్నమాల ఆనంద్ కుమార్



**కల్వకుర్తి అక్షిత న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల ఫలితాలు మొత్తం 22 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ తో సహా 13 వార్డులు,01 కాంగ్రెస్ రెబల్ తో 14 వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం జరిగింది బిజెపి పార్టీ 5 వార్డులు, బిఆర్ఎస్ పార్టీ,03 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు గెలుపొందడం జరిగింది కాంగ్రెస్ పార్టీ జెండా కల్వకుర్తి మున్సిపాలిటీ పై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నాయకత్వంలో మున్సిపల్ చైర్మన్ గా బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ భారీ మెజార్టీతో గెలిచి చైర్మన్ పీఠం దక్కించు కోవడం జరిగింది ఈ సందర్భంగా కల్వకుర్తి లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు గెలవడం తో కల్వకుర్తి మున్సిపాలిటీ పై కాంగ్రెస్ పార్టీ జెండాఎగరడం సంతోషంగా ఉందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు భాన సంచలతో టపాకాయలు కాలుస్తూ వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## చేర్యాల మున్సిపల్ కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల లో శుక్రవారం చేర్యాల మున్సిపాలిటీ సంబంధించి కౌంటింగ్ కొనసాగుతుండగా, ఈ కౌంటింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ వెంట ఉన్నవారిలో ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, స్థానిక తహసిల్దార్ దిలీప్ నాయక్, చేర్యాల సిఐ బానోతు రమేష్ మరియు ఎన్నికల కౌంటింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.